Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్ | సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 273
పేజీలు : 4
శుక్రవారం 01.05.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## మంత్రి హోదాలో వీహెచ్

- రేవంత్ సర్కార్ కీలక బాధ్యతలు



**టీ మీడియా, ఏప్రిల్ 30, హైదరాబాద్ బ్యూరో :** ఎన్నాళ్ల నిరీక్షణకు తెరపడింది. సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి. హనుమంతరావు ను రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర మంత్రి హోదాలో బీసీ సంక్షేమం, అభివృద్ధి సలహాదారుగా నియమించింది. ఈ మేరకు ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. హనుమంతరావు , తెలంగాణకు చెందిన భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు.ఆయన రాజకీయ ప్రస్థానం 50 సంవత్సరాలకు పైగా విస్తరించి ఉంది. 2004 నుండి 2016 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ, శాసనసభ్యుడిగానూ పనిచేసిన వీహెచ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాజకీయాలు రెంటిలోనూ ఒక అగ్రశ్రేణి నాయకుడిగా సేవలందించారు. యూత్ కాంగ్రెస్‌లో ఆయన చేసిన కృషికి, అలాగే గాంధీ కుటుంబానికి అత్యంత విశ్వాసపాత్రుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉన్న విషయం తెలిసిందే.

## తెలంగాణ రక్షణ సేన'కు ఈసీ గుర్తింపు

- 'టీఆర్ఎస్ నాకే రాసిపెట్టి ఉందేమో' కవిత




**టీ మీడియా, ఏప్రిల్ 30, హైదరాబాద్ బ్యూరో :** కల్వకుంట్ల కవిత పార్టీ 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)'కు ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ రక్షణ సేన పేరును ఈసీ ఆమోదించింది. ఈ నెల 25న పార్టీ పేరు తెలంగాణ రాష్ట్ర సేనగా ప్రకటించారు. అయితే తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరును ఈసీ ఆమోదం తెలిపింది. టీఆర్ఎస్ పార్టీకి అనుమతిస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు లేఖ అందజేశారు. ఆరంభంలో తెలంగాణ ప్రజా జాగృతి, తెలంగాణ జాగృతి, తెలంగాణ రక్షణ సేన, తెలంగాణ రాష్ట్ర జాగృతి, తెలంగాణ ప్రజాశక్తి తదితర పేర్లలో ఒక పేరుతో రాజకీయ పార్టీ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కవిత కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు.


మిగతా 3లో..

## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద..

# హైటెక్ భద్రత

- క్యూఆర్ కోడ్ ఉంటేనే లోపలికి ఎంట్రీ: ఈసీ
- కౌంటింగ్ కేంద్రాల వద్ద క్యూ ఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు





**టి మీడియా, ఏప్రిల్ 30,ఢిల్లీ బ్యూరో:**కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిరోధించడానికి మూడు అంచెల భద్రతా ఏర్పాట్లను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపింది. ఇందుకోసం క్యూ ఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు వ్యవస్థను ప్రవేశపెట్టనుంది. మే 4న ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో ఈ కొత్త వ్యవస్థను అమలు చేయనున్నట్లు ఈసీ పేర్కొంది. అదేవిధంగా, భవిష్యత్తులో జరిగే అన్ని లోక్?సభ, రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఈ విధానాన్ని ప్రవేశపెడతామని తెలిపింది.అయితే, కౌంటింగ్ కేంద్రాల్లో గుర్తింపును ధ్రువీకరించడం కోసం మూడు అంచెల భద్రతా విషయంపై ఈసీ వివరణ ఇచ్చింది. మొదటి, రెండు భద్రతా చెక్‌పాయింట్ల వద్ద రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డులను మాన్యువల్‌గా తనిఖీ చేస్తారని తెలిపింది. అలాగే, కౌంటింగ్? హాల్? సమీపంలో లోపలి భద్రతా వలయం వద్ద క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేసిన తర్వాతే లోపలికి అనుమతి ఉంటుందని పేర్కొంది. కౌంటింగ్? కేంద్రాల్లోకి ప్రవేశించడానికి ఈసీ అనుమతి పొందిన వ్యక్తులకు సైతం ఈ నూతన మార్గదర్శకాలు వర్తిస్తాయని ఈసీ స్పష్టం చేసింది. వీరిలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, సాంకేతిక సిబ్బంది, ఎన్నికల ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లు తదితరులు ఉన్నారు.

### మీడియా కోసం ప్రత్యేక ఏర్పాట్లు

అలాగే, మీడియా ప్రవేశ ఏర్పాట్లు యథాతథంగా కొనసాగుతాయని ఈసీ తెలిపింది. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం ఈసీ జారీ చేసిన అధికార పత్రాల ఆధారంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులకు ప్రవేశం కల్పిస్తామని కమిషన్ పేర్కొంది. కౌంటింగ్? కేంద్రాల వద్ద మీడియా కవరేజీని? సులభతరం చేయడానికి ప్రత్యేక మీడియా కేంద్రాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఈ నూతన విధానాన్ని అమలు చేయడానికి అవసరమైన అన్ని రకాల భద్రతా చర్యలను తీసుకోవాలని రిటర్నింగ్? అధికారులను ఈసీ ఆదేశించింది. ఇందుకోసం చెక్?పాయింట్ల వద్ద శిక్షణ పొందిన సిబ్బందిని మోహరించాలని సూచించింది. అలాగే, లెక్కింపు ప్రక్రియలో అత్యున్నత స్థాయి పారదర్శకత, భద్రత సామర్థ్యాన్ని పాటించేందుకు ఈ సూచనలను కచ్చితంగా పాటించాలని తెలిపింది. ఈ క్రమంలో, జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయక రిటర్నింగ్ అధికారులందరికి ఆదేశాలు జారీ చేసింది.ఇదిలా ఉండగా, అసోం, కేరళ, తమిళనాడు, బంగాల్, కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ పూర్తైంది. వీటికి సంబంధించి మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ క్రమంలో ఈసీ అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. బంగాల్?లో జరిగిన మొదటి దశ ఎన్నికల విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించలేదన్న ఆరోపణలపై ఈసీ తనదైన రీతిలో స్పందించింది. డైమండ్ హార్బర్ ప్రాంతానికి చెందిన ఐదుగురు పోలీసు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమర్పించిన నివేదిక ఆధారంగా ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ పేర్కొంది. ఎన్నికల విధుల్లో పోలీసుల ప్రవర్తనపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంది.కాగా, బంగాల్?లో రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో రికార్డు స్థాయిలో పోలింగ్? నమోదు అయినట్లు ఈసీ తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బంగాల్‌లో ఇదే అత్యధిక పోలింగ్ శాతమని పేర్కొంది. మొదటి దశలో 93.19 పోలింగ్? నమోదు కాగా, రెండో దశలో 91.66 శాతం పోలింగ్ నమోదైనట్లు ఈసీ వెల్లడించింది. గతంలో బంగాల్‌లో అత్యధిక పోలింగ్ 84.72 శాతంగా (2011 సాధారణ ఎన్నికలు) ఉండేదని ఈసీ పేర్కొంది.

## రూ.1208.41 కోట్లతో క్వాంటం వ్యాలీ ట్విన్

# టవర్ల నిర్మాణం

- మంత్రివర్గ కీలక నిర్ణయాలివే

**టీ మీడియా, ఏప్రిల్ 30, అమరావతి :** ఉద్యోగ, మౌలిక వసతులు, వ్యవసాయం, పట్టణాభివృద్ధి, పెట్టుబడులు వంటి అంశాలపై రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. మున్సిపాలిటీలకు చెందిన ఆస్తుల లీజ్ రెన్యూవల్, అద్దె నిర్ణయ విధానాల సవరణలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యూటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్ట సవరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో పలు కీలక నిర్మాణాలకు సంబంధించి క్యాబినెట్ పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం 20కుపైగా అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది.స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 2000 బ్యాచ్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదించింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యూటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్ట సవరణ ప్రతిపాదనలకు అంగీకారం తెలిపింది. హైకోర్టు, జిల్లా న్యాయస్థానాల్లో చీఫ్ కోర్ట్ మేనేజర్, సీనియర్ కోర్ట్ మేనేజర్లు, కోర్ట్ మేనేజర్లతో కలిపి 21 కొత్త పోస్టులు సృష్టికి ఆమోదం లభించింది. దిల్లీలోని ఏపీ భవన్‌లో అడ్వకేట్స్-ఆన్-రికార్డ్ కార్యాలయంలో ఆఫీస్ మేనేజర్ పోస్టును సెక్షన్ ఆఫీసర్‌గా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, ఈటీసీ శిక్షణ కేంద్రాల్లో 20 పోస్టులు (6 రెగ్యులర్, 14 అవుట్ సోర్సింగ్) సృష్టించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది.



**దిల్లీలో కొత్త ఏపీ భవన్ నిర్మాణం**

అదనంగా మరో 9 ఆఫీస్ సబ్‌ఆర్డినేట్ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ద్వారా భర్తీ చేసే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. ప్రకాశం జిల్లా రామాయపట్నంలో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు రూ.354 కోట్ల మేర పాలనా అనుమతులకు క్యాబినెట్ ఆమోదించింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చే ప్రతిపాదనకు అలానే దిల్లీలో 11.5 ఎకరాల్లో రూ.124.50 కోట్ల అంచనాతో కొత్త ఏపీ భవన్ నిర్మాణ ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. నెల్లూరు, కాకినాడ, కర్నూలు, కడప ప్రాంతాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రాజెక్ట్ విలువపై 2 శాతం స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇచ్చే ప్రతిపాదనకు ఇంక కృష్ణా నది తీర రక్షణ పనులకు రూ.443.26 కోట్లతో 3 ప్యాకేజీలకు సవరించిన పరిపాలనా అనుమతులు ఇచ్చారు.అమరావతిలో క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణానికి రూ.1208.41 కోట్లు వ్యయం చేసేందుకు మంత్రివర్గం అమోదం తెలిపింది. సచివాలయ, జీఏడీ, హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో ఫాసేడ్, గ్లేజింగ్, క్లాడింగ్ పనులు చేపట్టేందుకు గానూ రూ.2540 కోట్ల వ్యయం చేసేందుకు, రాష్ట్ర శాసనసభ భవనంలో వివిధ సివిల్ స్ట్రక్చర్ పనులకు గానూ రూ.798 కోట్లను వ్యయం చేసేందుకు ఆమోదం లభించింది. ఎల్పీఎస్ జోన్ 11లో రోడ్లు, డ్రైన్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల లాంటి మౌలిక సదుపాయాలను చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. రాజధానిలో 220 కేవీ లైన్స్ రీరూటింగ్ చేసేందుకు రూ.1180.54 కోట్ల మేర పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు.

**పెన్షన్ మంజూరు నిబంధనల్లో మార్పు**

2వ దశ ఎల్పీఎస్ గ్రామాల్లో రైతులకు యాన్యుటీ, పెన్షన్ మంజూరు కోసం నిబంధనల్లో మార్పు చేసేందుకు అమోదం తెలిపింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.40 వేల చొప్పున, జరీబుకు రూ.60 వేలకు కౌలును పెంపుకు అలానే ప్రతీ ఏటా మెట్ట భూములకు రూ.3 వేల చొప్పున, జరీబు భూములకు రూ.5 వేల చొప్పున పదేళ్ల పాటు పెంచేందుకు ఆమోదం లభించింది. వివిధ సంస్థలకు భూములను కేటాయించే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరులు, రెవెన్యూ, రవాణ శాఖలకు సంబంధించి పరిపాలనా అనుమతులు, సేవల మెరుగు ప్రతిపాదనలకు ఆమోదించింది.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ జూన్ 16 వరకు గడువు పొడిగింపు

- తెలంగాణ హైకోర్టు

3లో..



## మరోసారి చిక్కుల్లో విజయ్?

- చర్యలు తీసుకోవాలని ఈసీ, పోలీసులకు
- బాలల కమిషన్ సిఫార్స్?

**టీ మీడియా, ఏప్రిల్ 30, ఢిల్లీ బ్యూరో :** తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ మరోసారి చిక్కుల్లో పడ్డారు. విజయ్?పై చర్యలు తీసుకోవాలని తమిళనాడు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పోలీస్? శాఖతో పాటు ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసింది. పిల్లలను భావోద్వేగపరంగా ప్రేరేపించి, టి వి కె కి ఓటు వేసేలా తమ తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చేలా చేసి వారిని ఓట్లు సేకరించే సాధనంగా విజయ్ ఉపయోగించుకున్నారని కమిషన్ పేర్కొంది. ఎన్నికల ప్రచార ప్రసంగాల ద్వారా పిల్లలు తమ తల్లిదండ్రుల ఓటు నిర్ణయాలను ప్రభావితం చేసేలా ప్రేరేపించారన్న ఆరోపణల నేపథ్యంలో కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది.

మిగతా 3లో..












# చిన్నారుల అక్రమ రవాణా ముఠా గుట్టు రట్టు

## - మురుగన్ గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన -గుజరాత్ పోలీసులు




**టీ మీడియా, ఏప్రిల్ 30, హైదరాబాద్ బ్యూరో :** చిన్నారుల అక్రమ రవాణా కేసులో మురుగన్ ముఠా గుట్టు రట్టైంది. హైదరాబాద్‌లో మరోసారి తనిఖీలు చేపట్టిన గుజరాత్ పోలీసులు, మురుగన్ గ్యాంగ్‌ను అరెస్టు చేశారు. ఆదిలాబాద్‌లో గతేడాది వరకు ఇటుకల బట్టీలో పని చేసిన మురుగన్, ఒక్క ఏడాదిలోనే చైల్డ్ ట్రాఫికింగ్‌లో కీలకంగా మారాడు. గతేడాది చైతన్యపురి పీఎస్‌లో నమోదైన కేసులో మురుగన్ పేరు వెలుగులోకి వచ్చింది. 3 నెలల పాటు జైలులో ఉండి జులైలో విడుదలైన మురుగన్, ఆ తర్వాత దేశవ్యాప్తంగా చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. మురుగన్ భార్య కృష్ణవేణి మరో గ్యాంగ్‌ను నడుపుతున్నట్లు గుజరాత్ పోలీసులు గుర్తించారు. 25 మంది చిన్నారుల విక్రయాలు చేసినట్లు తేల్చారు. అయితే మురుగన్ గ్యాంగ్ సమాచారంతో హైదరాబాద్‌లో 3 ఫెర్టిలిటీ సెంటర్లకు సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కూకట్‌పల్లి, సికింద్రాబాద్, బంజారాహిల్స్ ఫెర్టిలిటీ సెంటర్లలో సోదాలు చేశారు.

**'ఆపరేషన్ దేవ్'తో బయటపడిన మురుగన్ నేర చరిత్ర**

ఏప్రిల్? 6వ తేదీన గుజరాత్?లోని బనాస్?కాంత జిల్లాలో దేవ్? అనే నాలుగేళ్ల బాలుడు కిడ్నాప్? అయ్యాడు. దీనిపై దర్యాప్తు ప్రారంభించిన అక్కడి పోలీసులు స్థానిక కిడ్నాపింగ్? ముఠాను గుర్తించి బాలుడిని కాపాడారు. ఆ బాలుడిని మరో ముఠాకు అమ్మేందుకే కిడ్నాప్? చేశామని చెప్పిన ఆ ముఠా, ఆ క్రమంలోనే మురుగన్? పేరును బయటపెట్టింది. దీంతో ఆ పేరు మీద ఏదైనా నేర చరిత్ర ఉందేమోనని పోలీసులు తమ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల పోలీసుల రికార్డులనూ వెతికారు. అంతేకాదు మురుగన్? ముఠా గురించి ఏఐ సాయం తీసుకోగా, మురుగన్? అలియాస్? బోగాసు నాగరాజు పేరు వెలుగులోకి వచ్చింది.గతంలో మురుగన్?పై రాచకొండ పోలీస్? కమిషనరేట్? పరిధిలోని చైతన్యపురి పోలీస్? స్టేషన్?లో కేసు నమోదు కావడంతో పూర్తి వివరాలు తెప్పించుకున్నారు. వారం రోజుల క్రితం కుమురం భీం జిల్లా కాగజ్?నగర్? పట్టణం నౌగాంబస్తీకి చెందిన మురుగన్?ను, అతడి ముఠాలో ఉన్న కాసారపు తిరుపతి, కాసారపు మల్లయ్యలను గుజరాత్? పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరందరినీ విచారించగా ముఠాలో ప్రధాన సూత్రధారులైన కృష్ణవేణి, అమూల్య పేర్లు బయటకు వచ్చాయి. ఇప్పుడు పరారీలో ఉన్న వీరి కోసం గుజరాత్? పోలీసులు గాలిస్తున్నారు.

**ఐవీఎఫ్? కేంద్రాల వద్ద కాపుకాసి విక్రయాలు**

హైదరాబాద్? మలక్?పేటకు చెందిన సోమ అమూల్య, సూరారం ప్రాంతానికి చెందిన కృష్ణవేణి, హైదరాబాద్? ప్రాంతానికి చెందిన ఇస్మాయిల్? అనే వ్యక్తితో కలిసి డబ్బులు సంపాదించేందుకు పిల్లల్ని విక్రయించేవారు. వీరంతా కలిసి ఐవీఎఫ్? కేంద్రాల వద్ద కాపుకాసి, పిల్లలు లేని దంపతులకు చిన్నారులను అమ్ముతామని రూ.లక్షల్లో ఒప్పందం చేసుకునేవారు. ఈ క్రమంలోనే బోదాసు నాగరాజు వీరితో కలిశాడు.ఆ తర్వాత వీరంతా కలిసి ఓ ముఠాగా ఏర్పడి మహారాష్ట్ర, గుజరాత్?, ఉత్తర్?ప్రదేశ్?లలో ఏజెంట్లను నియమించుకొని పిల్లల అమ్మకం మొదలుపెట్టారు. ఈ క్రమంలో రెండుసార్లు పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లినా, తిరిగి వచ్చాక మళ్లీ ఇదే పనిగా కిడ్నాప్?లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమకు బాలుడు కావాలని గుజరాత్? ముఠా సంప్రదించగా, ఈ ముఠా కిడ్నాప్?నకు పాల్పడింది. ఆపరేషన్? దేవ్? పేరుతో అక్కడి పోలీసులు దర్యాప్తు చేయగా, మురుగన్? ముఠా వ్యవహారం బయటకు వచ్చింది.

## గుమ్మడం అంగన్వాడి కేంద్రంలో

- **గ్రాడ్యుయేషన్ డే వేడుకలు**



**టీ మీడియా, ఏప్రిల్ 30, పెబ్బేరు:**పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామ అంగన్వాడి కేంద్రంలో గురువారం చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు చిన్నారులకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రంగురంగుల దుస్తులు ధరించిన చిన్నారులు పాటలు, నృత్యాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. పిల్లల ప్రతిభను చూసి తల్లిదండ్రులుఆనందంవ్యక్తంచేశారు. గ్రాడ్యుయేషన్పూర్తిచేసినచిన్నారులకు సర్టిఫికెట్లు అందజేసి, పాఠశాలవిద్యకుసిద్ధమవుతున్నందుకు అభినందనలు తెలిపారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధిలో అంగన్వాడి కేంద్రాల పాత్ర కీలకమని సిబ్బంది పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, శాంతమ్మతో పాటు చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ జాతీయ స్థాయికి

- **పెబ్బేరు క్రీడాకారుడు ఎంపిక**



**టీ మీడియా, ఏప్రిల్ 30, పెబ్బేరు:**హైదరాబాద్‌లో తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ (టీఎఫ్ఏ) ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అండర్-20 ఫుట్‌బాల్ క్రీడాకారుల ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన పెబ్బేరు కు చెందిన పరమేశ్ జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు.వనపర్తి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు చెందిన ఈ క్రీడాకారుడు, తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ పోటీలు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ రామకృష్ణ మఠంలో మే 3 నుండి మే 25, 2026 వరకు జరుగనున్నాయి.జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని ప్రతినిధ్యం వహించే అవకాశాన్ని సాధించిన పరమేశ్‌ను వనపర్తి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. కృష్ణ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, వెంకట్, జనరల్ సెక్రటరీ తిరుపతి, ట్రెజరర్ అప్సర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. రాజేందర్, ఫుట్‌బాల్ కోచ్ నాగరాజ్, కమలాకర్ తదితరులు అభినందించారు.

## దేవరకొండ పేద విద్యార్థులకు వరం

- **రూ.200 కోట్ల వ్యయంతో పాఠశాల పనులు**



**టీ మీడియా, ఏప్రిల్ 30, దేవరకొండ:** దేవరకొండ నియోజకవర్గంలోని పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. కొండమల్లేపల్లి మండలం కోల్ ముంతల్ పహాడ్ గ్రామంలో సుమారు 20 ఎకరాల స్థలంలో రూ.200 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న సమగ్ర నివాస పాఠశాల పనులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కలిసి ప్రారంభించారు. ఈ పాఠశాల కేవలం చదువుకే పరిమితం కాకుండా విద్యార్థులు, ఉపాధ్యాయులు అక్కడే నివసించేలా అత్యాధునిక వసతులతో ఆటస్థలాలతో ఒక విద్యా నగరంలా రూపుదిద్దుకోనుంది.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... పిల్లలకు నాణ్యమైన చదువుతో పాటు పౌష్టికాహారం అందించేందుకు భోజన ఖర్చులను 40 శాతం పెంచామని పాఠశాల నిర్వహణ నిధులను కూడా భారీగా పెంచామని తెలిపారు. పనులు త్వరగా పూర్తయ్యేలా ప్రతి 15 రోజులకు ఒకసారి నిధులు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ విద్యతో పాటు నియోజకవర్గ ఆరోగ్య అవసరాల కోసం దేవరకొండ ఆసుపత్రిని 200 పడకలకు పెంచాలని సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని మంత్రిని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణానికి కూడా నిధులు కేటాయించామని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఈ విద్యా ప్రాజెక్టు దేవరకొండ ప్రాంత భవిష్యత్తును మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ర్యాంకులతో సత్తా చాటిన విద్యాసంస్థలు

- **అభినందించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**టీ మీడియా, ఏప్రిల్ 30, వనపర్తి బ్యూరో :** పదో తరగతి ఫలితాలలో వనపర్తి పట్టణంలోని పలు విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి మరోసారి తమ ప్రతిభను చాటారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విద్యార్థులను అభినందించారు.అనుస్ అకాడమీలో చదువుతున్న టిఆర్ఎస్వి నాయకులు భాగ్యరాజ్ కుమార్తె అక్షర 547/600 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచింది.వనపర్తి టౌన్ ఫస్ట్‌గా, జిల్లా సెకండ్‌గా డా. సీ.వి. రామన్ టాలెంట్ స్కూల్ విద్యార్థిని వి. సంజన 582/600 మార్కులతో అద్భుత ఫలితం సాధించింది.సీ.వి. రామన్ టాలెంట్ స్కూల్ చెందిన మరో విద్యార్థిని మదిహ 564/600 మార్కులు సాధించి ప్రతిభను చాటింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహమే ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాగన్న యాదవ్, నరసింహ,కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్, సుబ్బు నందిమల్ల, సయ్యద్ జమీల్, అలీమ్, వంశీ, కుమార్,

## ఆర్టీసీ ఉద్యోగుల నిజాయితీ

- **మరిచిపోయిన అందజేసిన కండక్టర్. చిన్నమ్మ**
- **అభినందించిన బస్టాండ్ కంట్రోలర్. గంధం జాన్ రాజ్**




**టీ మీడియా, ఏప్రిల్ 30, వనపర్తి బ్యూరో :** ఆర్టీసీ బస్సులో ఫోన్ మరిచిపోయి వెళ్లిన ప్రయాణికురాలికి (ఉద్యోగికి )తిరిగి అప్పగించి ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. వివరాలు ఇలా గురువారం ఉదయం వనపర్తి నుంచి గద్వాల్ వెళ్తున్న బస్సులో వనపర్తి మెడికల్ కళాశాలలో పని చేస్తున్న ఉద్యోగి ప్రయాణించారు. అయితే వనపర్తి బస్టాండ్ నుంచి బయలు దేరిన ఉద్యోగి మర్రికుంట వద్ద ఫోన్ మరిచి బస్ దిగిపోయారు. కొద్దిసేపటికే తేరుకొని ఆందోళన చెందారు. వెంటనే ఆమె పాత్రికేయులు బొడ్డు పల్లి లక్ష్మణ్ ద్వారా వనపర్తి రూరల్ ఎస్ఐ. రిషి కేశ్ ని సశీప్రదించారు. వెంటనే ఎస్ఐ. రిషి కేశ్ ఫోన్ లొకేషన్ కనిపెట్టారు. దాని ద్వారా వనపర్తి బస్టాండ్ కంట్రోలర్.గంధం జాన్ రాజ్ సంప్రదించారు.వారు బస్సు కండక్టర్ చిన్నమ్మ ను ఫోన్ ద్వారా సంప్రదించగా, ఫోన్ బస్సులో దొరికిందని తన వద్దే ఫోన్ ఉందని చెప్పారు. గద్వాల్ నుంచి వనపర్తి బస్టాండ్ కు మధ్యాహ్నం 1 గంటకు చేరుకున్న తర్వాత బస్సు కండక్టర్. చిన్నమ్మ వనపర్తి బస్టాండ్ కంట్రోలర్.గంధం జాన్ రాజ్ కు ఫోన్ అప్పగించారు. వారి సమక్షంలో సదరు ఉద్యోగికి ఫోన్ అప్పగించారు. అనంతరం విధి నిర్వహణలో ఉండి ఫోన్ భద్రపర్చిన కండక్టర్. చిన్నమ్మ ను ప్రత్యేకంగా అభినందించారు. బస్సులో మరిచిపోయిన ఫోన్ నిజాయితీగా అప్పగించిన కండక్టర్. చిన్నమ్మ కు సదరు ఉద్యోగి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సహకరించిన రూరల్ ఎస్ఐ. రిషి కేశ్ ,వనపర్తి బస్టాండ్ కంట్రోలర్.గంధం జాన్ రాజ్, పాత్రికేయులు బొడ్డుపల్లి లక్ష్మణ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ధోతీ కార్యక్రమానికి హాజరైన

- **జిల్లెల ఆదిత్య రెడ్డి**



**టీ మీడియా, ఏప్రిల్ 30, వనపర్తి బ్యూరో :** వనపర్తి శ్రీ లక్ష్మీ గార్డెన్స్ లో జరిగిన చీర్ల జనార్ధన్ సాగర్ కుమారుల ధోతీ కార్యక్రమానికి హాజరైన రాష్ట్రఏఐపీసీ అధ్యక్షులు డా. జిల్లెల ఆదిత్య రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టీపిసిసి జనరల్ సెక్రటరీ నందిమల్ల యాదయ్య, చరణ్, పాతపల్లి అనిల్,సురేష్, మాజీ వైస్ ప్రెసిడెంట్ పందు సాగర్, మాధవ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.అనంతరం వనపర్తి జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి పట్టణ 28వ వార్డ్ కౌన్సిలర్ కోట్ల శిరీష కూతురు సాయి శ్రీజ పుట్టు చీర , కొడుకు శివప్రసాద్ పుట్టుపంచ కార్యక్రమానికి రాలేక పోయినందున గురువారంఇంటి దగ్గరికి వెళ్లి ఆ చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై సాయి శ్రీజ, శివప్రసాద్ ను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మాధవ రెడ్డి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఏఈ ని సన్మానించిన మాజీ మంత్రి



**టీ మీడియా, ఏప్రిల్ 30, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం 30వ వార్డుకు చెందిన పంచాయతీరాజ్ ఏఈ రామ్ రెడ్డి పదవీ విరమణ పొందిన సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వాకిటి శ్రీధర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హాజరై శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ్ రెడ్డి తన విధుల్లో నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసి ప్రజలకు విశేష సేవలు అందించారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కుటుంబ సమేతంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ,వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాగన్న జాగృతి వినోద్ యాదవ్, నరసింహ, కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్ కౌన్సిలర్ , సుబ్బు నందిమల్ల, సయ్యద్ జమీల్, అలీమ్, వంశీ, కుమార్, సంతోష్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు స్థానిక నాయకులు, సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య చరిత్రలో అభ్యుదయ నినాదం శ్రీ శ్రీ



**టీ మీడియా, ఏప్రిల్ 30, వనపర్తి బ్యూరో :** తెలుగు సాహిత్య చరిత్రలో అభ్యుదయ నినాదం మహాకవి శ్రీ శ్రీ అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. గురువారం సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ జయంతిని స్థానిక రేడియంట్ హై స్కూల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన అనుసరించిన అభ్యుదయ కవితా మార్గంలో ఎన్నో రచనలు వెలువడ్డాయనీ వివరించారు.శ్రీశ్రీ సాహిత్య విలువలతో కూడిన సినిమా పాటలను కూడా రచించాడని ఆయన తెలుగు కవితా వైతాళికుడని శంకర్ గౌడ్ పేర్కొన్నారు.ఈనాటి కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు,కవులు కందూరు నారాయణ రెడ్డి,బైరోజు చంద్ర శేఖర్,గాయకుడు ఎం. ఎ సత్తారు, బందారు శ్రీనివాస్, దేశి రాములు యాదవ్, బుచ్చిబాబు,భాస్కర్,ఉప్పరి తిరుమలేశు , స్టీఫెన్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన బాధితుని పరామర్శించిన

- **-జిల్లెల చిన్నారెడ్డి**



**టీ మీడియా, ఏప్రిల్ 30,పెబ్బేరు :** పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన జయసింహారెడ్డి గత వారం క్రితం అనారోగ్య రీత్యా శాస్త్ర చికిత్స చేయించుకున్న సంగతి తెలుసుకొని వారి నివాసంలో జయ సింహారెడ్డిని పరామర్శించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీయడం జరిగింది . త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది .పరామర్శించిన వారిలో పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, రాంపురం సహదేవుడు, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి ,రాంపురం ఈశ్వర్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్ ,భాస్కర్, గట్టు రాజు, రవి,అనిల్, తదితరులు ఉన్నారు.

## పోటీపడి మార్కులు తెచ్చుకున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**టీ మీడియా, ఏప్రిల్ 30, వనపర్తి బ్యూరో :** వనపర్తి ప్రభుత్వ పాఠశాలలో మొదటి సంవత్సరం మార్కులు తెచ్చుకున్న జీవన్ సాయి 536 మార్కులు, గురు రాఘవేంద్ర 519 మార్కులు తెచ్చుకున్న విద్యార్థులను అలాగే బుద్ధారం ప్రభుత్వ పాఠశాలలో మొదటి మార్కులు తెచ్చుకున్న భారతి 518 మార్కులతో , పోల్కపాడులో ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానం సంపాదించిన విద్యార్థిని మౌనిక లను ఘనంగా సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, పోల్కపాడు సర్పంచ్ బంగారయ్య, 22 వార్డు కౌన్సిలర్ భర్త శ్రీనివాసులు, బీఎస్పీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మై బూస్, టిడిపి నాయకులు కొత్తగొల్ల శంకర్, సుంద రామస్వామి, ఖాజా వనపర్తి జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, రవీందర్ గౌడ్, నరేష్, గురు రాజు యాదవ్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు గాని తమ తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో కాకుండా ప్రభుత్వ స్కూల్లోని చదివించాలని వారిని మిగతావారు కూడా అనుసరిస్తారని ఎందుకంటే ప్రభుత్వ స్కూలల్లో నాణ్యవంతమైన టీచర్లు ఉంటారు.విద్యార్థులు డబ్బులు లేకుండా పాస్ అవుతున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో లక్షలు పెట్టి అన్యాయం అవుతున్నారు కనుక హైదరాబాదులో చదివించేవారు ఆలోచించి వనపర్తి లోనే చదివించాలని విజ్ఞప్తి చేశారు.

## పదవీ విరమణ పొందిన శ్రీనివాసరావుకు సన్మానం

**వాకిటి శ్రీధర్ జిల్లా అధికార ప్రతినిధి**



**టీ మీడియా, ఏప్రిల్ 30, వనపర్తి బ్యూరో :**గోపాల్ పేట మండలం మున్ననూరు యుపిఎస్ పాఠశాలలో పనిచేస్తూ పదవి విరమణ పొందిన సురభి శ్రీనివాస్ రావుని వారి మిత్రబృందం ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వాకిడి శ్రీధర్ మాట్లాడుతూ సురభి శ్రీనివాస్ రావు విద్యావ్యవస్థలో ఎనలేని సేవలు అందించారని విద్యావ్యవస్థ పటిష్టానికి డ్రాప్స్ ను బడిలో చేర్పించడానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ భారతీయ ప్రేమ్ నాథ్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు రవి ప్రకాష్ రెడ్డి గోవింద్ గౌడ్, మధుసూదన్ రెడ్డి శివరాంరెడ్డి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ధీరామల్లు యాదవ్



**టీ మీడియా, ఏప్రిల్ 30, వనపర్తి బ్యూరో :** గోపాల్ పేట మండలం మున్ననూరు గ్రామపంచాయతీ చెందిన మల్టీ పర్పస్ వర్కర్ వంగూరి నరేష్ భార్య రక్తహీనతతో బాధపడుతున్న విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దండే ధీర మల్లు యాదవ్ మానవత దృక్పథంతో తన వంతు 8000/-ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సాయం కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చేరుస్తున్నారా..?

- **వెబ్‌సైట్లో గుర్తింపు ఉన్న పాఠశాలల జాబితా**



**టి మీడియా, ఏప్రిల్ 30,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల జాబితాను పాఠశాల విద్యాశాఖ తమ వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచింది. స్టేట్? బోర్డుతో పాటు సీబీఎస్ఈ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్?), ఐసీఎస్ఈ, ఐబీ, ఇతర బోర్డులకు అనుబంధంగా ఉన్న పాఠశాలల వివరాలను జిల్లా, మండలాల వారీగా వెబ్‌సైట్. లో ఉంచారు. 'జోరుగా ప్రవేశాలు – ఉన్నాయా అనుమతులు?' అనే శీర్షికన ఈ నెల 25న 'ఈనాడు-ఈటీవీ భారత్?'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ బుధవారం నుంచి జాబితాను అధికారిక వెబ్‌సైట్లో పొందుపరిచారు.జిల్లా, మండలం, పాఠశాల పేరు, దాన్ని నెలకొల్పిన సంవత్సరం, ఏ బోర్డు సిలబస్, అడ్రస్? తదితర వివరాలను ఉంచారు. త్వరలోనే ఆ పాఠశాలలకు ఎప్పటి వరకు గుర్తింపు ఉంది అనే వివరాలను కూడా వెల్లడిస్తామని అధికారులు వివరించారు. విద్యాశాఖ వెబ్‌సైట్?లో ఉంచిన జాబితాను పరిశీలించి, అందులో ఉన్న పాఠశాలల్లోనే పిల్లల్ని చేర్పించాలని డైరెక్టర్ నవీన్ నికోలస్ సూచించారు. ఫీజు వివరాలను వెల్లడించరా? : ఈ రోజుల్లో విద్య అనేది అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారింది. పాఠశాలల ఫీజుల నియంత్రణలో తీవ్రమైన జాప్యం జరుగుతోంది. విద్యా సంవత్సరాలు మారుతున్నాయి తప్ప వాటి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు మాత్రం శూన్యమవుతున్నాయి. కానీ ప్రస్తుతం మాత్రం వేతన వార్షిక ట్యూషన్ ఫీజు ఎంతో వెబ్?సైట్?లో ఉంచినట్లయితే ఏ పాఠశాలలో ఫీజులు ఏవిధంగా ఉన్నాయనేది తెలిస్తుందని కోరుతున్నారు. ఫలితంగా ఏటా ఎంత ఫీజు పెరుగుతుందో తెలుసుకోవచ్చు.

## మదర్స్ ల్యాబ్ పాఠశాల విద్యార్థులకు సన్మానం

**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**టీ మీడియా, ఏప్రిల్ 30, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా మదర్స్ ల్యాబ్ పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఘనంగా సన్మానించారు. వైష్ణవి 568, అదిల్లా 562, మానస560, శ్రీనిధి 557 మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి వారి ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు. ఈ స్థాయిలో సాధించిన విజయమే భవిష్యత్తు ఉన్నత విద్యకు పునాది అవుతుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని సూచించారు. గురువుల మార్గదర్శకత్వం ,తల్లిదండ్రుల ప్రోత్సాహం విజయంలో కీలకమని తెలిపారు.పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే క్రమశిక్షణతో పాటు పట్టుదల అవసరమని చెప్పారు.విద్యార్థులు లక్ష్యసాధనలో నిరంతరం శ్రమించాలన్నారు.విద్యార్థులు తమ జీవితంలో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.పాఠశాల యజమాన్యం ముబిన్ ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, శ్రీరంగాపురం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, సీనియర్ నాయకులు ఎంట్ల రవి, ద్వార పోగు విజయ్ బాబు, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరా



- విద్యుత్ శాఖకు భట్టి విక్రమార్క ఆదేశాలు

**టీ మీడియా, ఏప్రిల్ 30, హైదరాబాద్ బ్యూరో :** ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇంధన శాఖ మంత్రి భట్టి మాట్లాడుతూ.. రాష్ట్రంలో తీవ్రమైన వేసవి తాపం కారణంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నప్పటికీ, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరాను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ దృష్ట్యా, రాష్ట్ర విద్యుత్ సరఫరా పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి ప్రజా భవన్‌లో ఇంధన శాఖ సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పాటు, ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్ల వినియోగం గణనీయంగా పెరిగిందని అధికారులు మంత్రికి తెలియజేశారు. ఈ పరిస్థితికి వ్యవసాయ అవసరాలు కూడా తోడవడంతో, విద్యుత్ గ్రిడ్‌పై అదనపు ఒత్తిడి ఏర్పడింది. దేశవ్యాప్తంగా విద్యుత్ మార్కెట్‌పై తీవ్రమైన ఒత్తిడి ఉన్నప్పటికీ, రాష్ట్ర అవసరాలకు ఎటువంటి కొరత లేకుండా చూసేందుకు, విద్యుత్ ఎక్స్ఛేంజ్ ద్వారా అదనపు విద్యుత్‌ను సేకరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులు, తాగునీటి సరఫరా పథకాలు, ఇతర అత్యవసర సేవలకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకూడదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. నిరంతర పర్యవేక్షణకు అధికారులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అన్ని విద్యుత్ ఉత్పాదక యూనిట్లను వాటి పూర్తి సామర్థ్యంతో వినియోగించుకోవాలని, జలవిద్యుత్ ఉత్పత్తిని సమర్థవంతంగా నిర్వహించాలని కూడా ఉపముఖ్యమంత్రి ఆదేశించారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, విద్యుత్ సంస్థలన్నీ పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ స్థిరంగా ఉందని, ఎటువంటి సవాలనైనా ఎదుర్కోవడానికి తగిన ఏర్పాట్లు ఉన్నాయని అధికారులు మంత్రికి హామీ ఇచ్చారు.పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించి, అన్ని వర్గాల వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను నిర్ధారించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని పునరుద్ఘాటిస్తూ, క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్‌కో సీఎండీ హరీష్, స్పీడిసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మరోసారి చిక్కుల్లో విజయ్?

ఎన్నికల ప్రచారానికి సంబంధించిన వివిధ చట్టాల ప్రకారం పిల్లలను సహాయకులుగా లేదా సామాన్య ప్రజలను చేరువవడానికి ఒక మాధ్యమంగా ఉపయోగించడం నిషేధం. ఈ విషయంలో తమిళ వెట్రి కళగం నాయకుడు జోసెఫ్ విజయ్, ఆయన ప్రచార విభాగం తమ రాజకీయ పార్టీని సామాన్య ప్రజలకు చేరవేయడానికి పిల్లలను సహాయకులుగా, మాధ్యమంగా చాలా చాకచక్యంగా ఉపయోగించి ఉన్నారా అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది ఏమాత్రం అనుమతించే వ్యూహం కాదు. ఈ క్రమంలోనే ఆయన బాలల న్యాయ (సంరక్షణ, రక్షణ) చట్టం, 2015లోని సెక్షన్లు 75, 83లను ఉల్లంఘించారు. అందువల్ల, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు విజయ్‌పై అధికారిక విచారణ జరపాలి.మరోవైపు పిల్లలను రెచ్చగొట్టే విధంగా ఉన్న విజయ్ ప్రసంగాలు ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, యూట్యూబ్‌లో ప్రచారం అవుతున్నాయని బాలల కమిషన్ గుర్తుచేసింది. అలాంటి కంటెంట్‌ను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. "అయితే, పెద్దలు ఇలాంటి చట్టపరమైన ఉల్లంఘనలపై ఫిర్యాదులు చేసే అవకాశం ఉంటుంది. కానీ పిల్లలకు చట్టపరమైన నిబంధనల గురించి అవగాహన ఉండే అవకాశం లేదు. అందువల్ల, పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఈ సంస్థ విజయ్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది." అని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్? పేర్కొంది.2026 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీవీకే పార్టీ జోరుగా ప్రచారం చేసింది. ఈ క్రమంలోనే ఓ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న టీ వి కె అధినేత విజయ్, పిల్లలు తమ తల్లిదండ్రులను 'ఈల' గుర్తుకు ఓటు వేయమని చెప్పాలంటూ సూచించారు. ఈ ప్రసంగం తర్వాత వ్యాఖ్యలను సంబంధించి వివిధ వర్గాల నుంచి అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఆయనపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు తీవ్రమయ్యాయి. రాజకీయ ప్రయోజనాల కోసం పిల్లలను ప్రేరేపించడం చట్టవిరుద్ధమైన చర్య అని విమర్శలు వచ్చాయి.

**ఆలయాలను సందర్శిస్తున్న విజయ్**

ఇదిలా ఉండగా ఎన్నికల ముగిసిన తర్వాత సినీనటుడు, తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ వరసగా దేవాలయ పర్యటనలు చేస్తున్నారు. బుధవారం మహారాష్ట్రలోని ప్రసిద్ధ షిర్డీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. షిర్డీ చేరుకున్న ఆయనకు ఆలయ పూజారులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. సాయిబాబా ఆలయంలో విజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా సమాధిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట టీవీకే పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ఉన్నారు. ఈనెల 23న ముగిసిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం విజయ్ ప్రార్థనలు చేశారని టీవీకే వర్గాలు తెలిపాయి. విజయ్ రాకతో షిర్డీ ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. తమ అభిమాన నటుడిని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు, అభిమానులు అక్కడికి చేరుకున్నారు.అంతకుముందు తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా తిరుచెందూరులో ఉన్న ప్రసిద్ధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు విజయ్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి ఆయుధమైన బల్లెం, శాలువాతో విజయ్‌ను సత్కరించారు. స్వామి నిజరూప దర్శనంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట టీవీకే ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు. విజయ్‌ను చూసేందుకు ఆలయం వద్దకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలి వచ్చారు.

# దేవతలు బొడ్రాయి ప్రతిష్ట లో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా ,ఏప్రిల్ 30, పెబ్బేర్ :**మండలంలోని శాఖాపూర్ గ్రామంలో పెద్దమ్మ గుడి పోచమ్మ గుడి కర్రెమ్మ గుడి ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై విగ్రహాలను దర్శించుకుని గ్రామ ప్రజల పసిడి పంటలు పండిస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో,సర్పంచ్ నికిత , కాంగ్రెస్ నాయకులు సహదేవుడు కృపాకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,ఎంట్ల రవి,పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్, గ్రామ ప్రజలు ,పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన'కు ఈసీ గుర్తింపు

**తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తా**

తెలంగాణ రక్షణ సేన పేరుకు ఈసీ ఆమోదంపై కవిత హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్‌కు ఈసీ ఆమోదం తెలిపిందని ఎక్స్ వేదిగా తెలిపారు. సమస్త తెలంగాణ సమాజానికి తెలియచేయడానికి సంతోషిస్తున్నానని, జనవరిలో ఈసీ నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తు చేశామని అన్నారు. మొత్తం ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నామని, మూడో ప్రాధాన్యతగా ఇచ్చిన పేరును ఈసీ ఆమోదించిందని వెల్లడించారు. టీఆర్ఎస్ తనకు రాసిపెట్టి ఉందేమో అని తెలిపారు. రెండు దశాబ్దాలుగా చేస్తున్న కృషిని కొనసాగిస్తానని, తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తానని స్పష్టం చేశారు.

**అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చు**

కొత్త పార్టీ పేరు అంశంలో కల్వకుంట్ల కవితకు ఈసీ లేఖ రాసింది. తెలంగాణ రక్షణ సేన పేరును ప్రాథమికంగా ఈసీ ఖరారు చేసింది. పార్టీ పేరుపై రెండు జాతీయ, రెండు స్థానిక పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని ఈసీ సూచించింది. కొత్త పార్టీ పేరుపై అభ్యంతరాలుంటే తెలపాలన్న ఎన్నికల సంఘం 30 రోజుల్లోపు అభ్యంతరాలను తెలపాలని పేర్కొంది. అభ్యంతరాల పరిశీలన తర్వాత పార్టీ పేరు ఖరారు చేస్తామని ఈసీ ప్రకటించింది.

**తెలంగాణ రాష్ట్ర సేనగా కవిత ప్రకటన**

ఈ నెల 25న మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీ పెద్ద ఎత్తున ప్రకటించారు. పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రం కోసం అనేక కష్టాలు పడి పిడికిలి బిగించి కొట్లాడామని తెలిపారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో హిట్లర్ పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కలిసి రాష్ట్ర ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మ కోల్పోయినందుకే టీఆర్ఎస్ వచ్చిందని స్పష్టం చేశారు.

## జర్నలిస్టుల అక్క్రిడిటేషన్
# జూన్ 16 వరకు గడువు పొడిగింపు

**-తెలంగాణ హైకోర్టు**




**టీ మీడియా ,ఏప్రిల్ 30, హైదరాబాద్:** జర్నలిస్టుల అక్క్రిడిటేషన్ కార్డుల గడువును 2026 జూన్ 16 వరకు పొడిగించింది. G.O. Ms. No. 252 , దాని సవరణ అయిన. 103ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరుపుతూ కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సహా మరికొందరు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల చెల్లుబాటును ప్రశ్నిస్తూ, విచారణ కొనసాగుతున్నంత వరకు అక్క్రిడిటేషన్ సదుపాయాలను కొనసాగించాలని వారు కోరారు. పిటిషనర్ల తరఫున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు.విచారణ సందర్భంగా స్పెషల్ అడ్వకేట్ జనరల్ ప్రభుత్వ అభిప్రాయాన్ని కోర్టుకు తెలియజేశారు. ప్రభుత్వం ఇప్పటికే ఒక నెలపాటు కార్డుల గడువు పొడిగించాలని నిర్ణయించిందని చెప్పారు. అయితే, అది సమ్మర్ సెలవులతో సరిపోతుందని గమనించిన కోర్టు, జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గడువును జూన్ 16 వరకు మరింతగా పొడిగించింది.కోర్టు స్పష్టంగా తెలిపింది . ప్రస్తుత అక్క్రిడిటేషన్ కార్డులు అన్నీ 2026 జూన్ 16 వరకు చెల్లుబాటు అవుతాయని. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి కోర్టు సమయం ఇచ్చింది.జర్నలిస్టులకు తాత్కాలిక ఊరటఈ నిర్ణయం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అక్క్రిడిటెడ్ జర్నలిస్టులు అధికారిక కార్యక్రమాలకు అంతరాయం లేకుండా హాజరవుతారు. అలాగే అక్క్రిడిటేషన్‌కు సంబంధించిన అన్ని ప్రయోజనాలు కూడా కొనసాగుతాయి. దీంతో వారి వృత్తిపరమైన పనుల్లో ఎలాంటి ఆటంకం ఉండదు.ఇక ఫెడరేషన్ తరఫున ఒక ఇంటర్‌లోక్యూటరీ అప్లికేషన్ కూడా దాఖలు చేశారు. అందులో, వచ్చిన దరఖాస్తుల సంఖ్య, జారీ చేసిన కార్డులు, తిరస్కరించిన దరఖాస్తులు మరియు వాటి కారణాల వివరాలను కోర్టు ముందు ఉంచాలని కోరారు. ఈ అంశాన్ని తదుపరి విచారణలో కోర్టు పరిశీలించనుంది.ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఘౌస్ మొహియుద్దీన్ ఈ నిర్ణయాన్ని స్వాగతించారు. అయితే, ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని పేర్కొన్నారు. శాశ్వత పరిష్కారం కోసం తమ న్యాయ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.కోర్టు తదుపరి విచారణను జూన్ 16, 2026కు వాయిదా వేసింది. ఆ విచారణలో ఈ ప్రభుత్వ ఆదేశాల భవిష్యత్తుపై తుది నిర్ణయం తీసుకోనుంది.ఈ పరిణామం రాష్ట్రంలోని మీడియా వర్గాలకు ముఖ్యమైనదిగా భావిస్తున్నారు. ఇది వారి పనిలో స్థిరత్వాన్ని కల్పించడంతో పాటు, అక్క్రిడిటేషన్ విధానాలపై కొనసాగుతున్న ఆందోళనలను కూడా వెలుగులోకి తెచ్చింది.

# జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**టీ మీడియా, ఏప్రిల్ 30, పెబ్బేరు :**పెబ్బేరు పట్టణంలోనీ జిల్లా పరిషత్ హై స్కూలు కు చెందిన విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 46 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 44మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు ప్రతిభ కనబరిచారని వారిలో జయశంకర్ 543 చరణ్ క్రిష్ణ 507 మురళి 500 మార్కులు సాధించారని ప్రధానోపాధ్యాయులు గుండ్రాతీ నరసింహగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు విద్యార్థుల తల్లి తండ్రులకు అభినందనలు తెలిపారు.

# వి ఆర్ ఓ మూతి పళ్ళు రాలగొట్టిన ఆకతాయిలు

**-మద్యం మత్తులో బరితెగింపు**



**టీ మీడియా, ఏప్రిల్ 30, కడప :** కడప జిల్లా పుల్లంపేట మండలం అనాసముద్రం విఆర్వో సుబ్బరాయుడుపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ ఘటనలో ఆయన మూడు మూతి పళ్ళు రాలి పోయాయి. వి ఆర్ ఓ భోజనం ముగించుకుని కార్యాలయం బయట రోడ్డు పక్కన స్కూటర్ ను ఆపి మూత్ర విసర్జన చేస్తున్నాడు. ఆ సమయంలో కొందరు యువకులు మద్యం సేవించి ఆటోతో విఆర్వో సుబ్బ రాయుడు స్కూటర్ ను ఢీ కొన్నారు.దీంతో ఆగ్రహించిన సుబ్బ రాయుడు ఏరా తాగి ఉన్నారా? అని మందలించాడు. మత్తులో ఉన్న యువకులు విఆర్వో సుబ్బరాయుడు పైదాడి చేశారు. ఈ దాడిలో విఆర్వో సుబ్బరాయుడు మూడు మూతి పళ్ళు రాలిపోవడంతో పాటు తలకు బలమైన గాయాలు అయ్యాయి. ఆయనను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బాధితుని ఫిర్యాదు మేరకు పుల్లంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వాలు మారిన మారని కార్మికుల బతుకులు

- సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి
- అవగాహన కల్పించాలి , పెన్షన్ సౌకర్యం కల్పించాలి



**టీ మీడియా, ఏప్రిల్ 30, వనపర్తి బ్యూరో :** తాజ్ మహల్ కట్టించిన వారిది కాదు చరిత్ర అంటే దాని నిర్మాణానికి రాళ్లు ఎత్తిన కూలీలది చరిత్ర. ప్రపంచంలోని అతిపెద్ద దేశాలలో భరతదేశం రెండవది. మనదేశంలో పరిశ్రమల రంగం తర్వాత అత్యధికంగా కార్మికులను కలిగిన రంగం నిర్మాణ రంగం. దేశంలో దాదాపు 10 కోట్ల మందికిపైగా కార్మికులు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ నిర్మాణ పనిలో 46 రంగాలకు సంబంధించిన కార్మికులు పనిచేస్తారు. ఒక ఇంటి నిర్మాణానికి పూను కోవాలంటే(కూలీ) శ్రమ జీవితో ప్రారంభమై తాపీ మేస్త్రి, ఎలక్ట్రిషియన్, పెయింటర్, వడ్రంగి ప్లంబర్, కార్పెంటర్, రాళ్లు కొట్టే కూలీలు, ట్రాక్టర్ అండ్ మోటార్ డ్రైవర్స్, మిషనరీ ఆపరేటర్స్ ఇలా మిగతా రకాల కార్మికులతో భవన నిర్మాణరంగం కొన సాగుతోంది. ఈ దేశానికి తలమానికమైన తాజ్ మహల్ కుతుబ్ మినార్, చార్మినార్ లతోపాటు నది ప్రాజెక్టులు బాక్రానంగల్, శ్రీశైలం, నాగార్జున సాగర్ మన జిల్లాలోని జూరాల ప్రాజెక్టు లాంటివి కాక అనేక సుందర కట్టడాలు నిర్మించిన చరిత్ర భవన నిర్మాణ కార్మికుంది. కానీ భవన నిర్మాణ కార్మికుల స్థితిగతులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ఎన్ని ప్రభుత్వాలు మారిన మే డే సందర్భంగా నాయకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చిన మారడం లేదు. మన దేశంలో 1996లో కేంద్ర ప్రభుత్వం బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ చట్టాన్ని తీసుకొచ్చింది. అది మన రాష్ట్రంలో 2007 భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుగా ఏర్పాటయ్యింది.

2009 సం నుండి కార్మికులచేత సభ్యత్వం ప్రారంభమైంది. మన ఉమ్మడి జిల్లాలో ఎక్కువ మంది భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నందున మన వనపర్తి జిల్లాలో 48,000 మంది కార్మికులు మాత్రమే సభ్యత్వం కలిగి ఉన్నారు. ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కల్పించి కల్పించాలి.

**అడ్డాల దగ్గర సౌకర్యాలు కల్పించాలి**

భవన నిర్మాణ కార్మికులకు పట్టణాల్లో నగరాల్లో, అడ్డాల దగ్గర ఎలాంటి సౌకర్యాలు లేవు. టాయిలెట్స్, షెడ్లు మంచినీటి సదుపాయం లేక అనారోగ్యానికి గుర వుతున్నారు. వేసవి కాలం వర్షాకాలంలో నరకయాతన పడుతున్నారు. సంక్షేమ బోర్డు పథకాల దరఖాస్తులకు సులభతర పద్ధతుల అవకాశం ఉండాల్సి ఉండగా ప్రస్తుతం కఠినంగా ఉన్నందున దీన్ని మార్చాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.అలాగే దారకాస్తుదారుల క్లెయిమ్లకు ఇచ్చే అమౌంట్స్ను పెంచాలి. 60 ఏళ్లు నిండిన ప్రతీ భవన నిర్మాణ కార్మికుడికి కనీస పెన్షన్ సౌకర్యం కల్పించాలని కార్మికుల కోరుతున్నారు.

**లబ్దిదారులుగా నమోదు చేసుకొనుటకు కావలసిన అర్హతలు**

భవన నిర్మాణ కార్మికుడై / కార్మికురాలై వుండవలెను.

18 సం॥ముల నుండి 60 సం॥ముల లోపు వయస్సు కలిగిన వారు మాత్రమే అర్హులు.నమోదు చేయగోరు దినమునకు ముందు గల 12 నెలలలో 90 రోజులకు తక్కువ కాకుండా భవన ఇతర నిర్మాణ రంగములలో పనిచేసి వుండవలెను.

**నమోదు చేయు విధానము**

లబ్దిదారులు నిర్ణీత ఫారం నందు దరఖాస్తు చేసుకొనవలెను.సంక్షేమ పథకాల ద్వారా చేకూరు లబ్దిని పొందుటకై తమ పై ఆధారపడివున్న కుటుంబ సభ్యుల వివరములు, నామిని పేర్లను నిర్మాణ పేర్లను దరఖాస్తు ఫారం నుందు తప్పనిసరిగా పొందు పరచవలెను.దరఖాస్తుతో పాటుగా నిర్మాణ రంగములో పని చేయుచున్నట్లు ధృవీకరణ పత్రము జతచేయవలెను.కార్మికుల లేదా నిర్మాణ రంగ కార్మిక సంఘముల అభ్యర్ధన మేరకు, వ్యక్తిగతంగా ధృవీకరించు కొనిన తరువాత కార్మిక శాఖలో సహాయ కార్మిక అధికారి స్థాయికి తక్కువకాని అధికారి ధృవీకరించవచ్చును.

ఈ చట్ట పరిధిలో నమోదు చేయబడిన నిర్మాణ సంస్థ లేదా యాజమాని ధృవీకరణ పత్రమును జారీ చేయవచ్చును.నిర్మాణ రంగములో గల ప్రభుత్వ సంస్థలు కూడా ధృవీకరించవచ్చును.ఈ క్రింది పత్రములు దరఖాస్తు ఫారంకు జతపరచవలెను పాస్ పోర్టుసైజ్ ఫోటోలు (రెండు) దరఖాస్తుపై (ఒకటి) అంటించవలెను.ఫోటో (రెండవ) వెనుక భాగమున కార్మికుని పేరు వ్రాసి కవరులో పెట్టి దరఖాస్తుకు జత చేయవలెను.ధృవీకరణ పత్రం జారీ చేయువారు రెండు ఫోటోలపై ధృవీకరించవలెను. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జతపరచవలెను.వయస్సు ధృవీకరణకై విద్యాసంస్థలు జారీ చేసిన సర్టిఫికెట్లు లేదా డాక్టరు సర్టిఫికెటు జత చేయవలెను. మీ సేవలో దరఖాస్తు చేసిన తర్వాత నమోదు రుసుము చెల్లించిన చలాన్ ప్రతిని దరఖాస్తు ఫారంకు జతపరచవలెను. సహాయ కార్మిక అధికారులందరు వారి భౌగోళిక పరిధిలో నమోదు చేయు అధికారులుగా నియమింపబడినారు. అట్లు నమోదు పొందిన కార్మికుల జాబితాను ప్రతి యజమాని విడిగా ఫారం నందు పొందు పరచవలెను. ఏదేని కారణముల చేత నమోదు చేసుకొనుటకు తిరస్కరించబడిన కార్మకుడు పై అధికారికి అప్పీలు చేసుకొనుటకు వీలు కల్పించబడినది.కనుక లబ్ధిదారులు ప్రతి 5 సంవత్సరులుగా గాను రూ॥ 60/- చెల్లించి తప్పనిసరిగా నవీకరించుకొనవలెను. నమోదు రుసుము, రెన్యువల్ రుసుమును చెల్లించిన చలాన్ ప్రతి (తమ కాపీని) జాగ్రత్తగా భద్రపరుచుకొనవలెను.

**సంక్షేమ మండలి ద్వారా చేకూరు లబ్ది**

వివాహ కానుక మహిళా కార్మికురాలి వివాహం / కార్మికుల ఇద్దరు కుమార్తెల వివాహ సందర్భంగా ఒక్కొక్కరికి రూ॥ 30,000/- కానుకగా ఇవ్వబడును.

**ప్రసూతి సహాయము :** మహిళా కార్మికులకు, కార్మికుని భార్యకు, కార్మికుని ఇద్దరు కుమార్తెలకు ఒక్కొక్కరికి రూ॥ 30,000/- (రెండు కాన్పుల కొరకు) ఇవ్వబడును.ప్రమాదవశాత్తు మరణిస్తే : ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుని కుటుంబ సభ్యులకు రూ॥ 6,00,000/- ఆర్థిక సహాయం శాశ్వత అంగవైకల్య సహాయము :ప్రమాదవశాత్తు పూర్తి శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి రూ. 5,00,000/- ఆర్థిక సహాయం. ప్రమాదవశాత్తు పాక్షిక శాశ్వత అంగవైకల్యము కలిగిద వారికి రూ॥ 4,00,000/- ల వరకు ఆర్థిక సహాయం అందచేయబడును.

**సహజ మరణం :** సహజ మరణము పొందిన కార్మికుని కుటుంబ సభ్యులకు రూ॥200000/- ఆర్థిక సహాయం ఇవ్వబడును.

**చిన్న చిన్న పొరపాట్లు సరి చేస్తే**

చిన్న చిన్న పొరపాట్లు సరి చేస్తే అధికారం డిసిఎల్ఎ కి ఇవ్వాలి. యాభై ఐదు సంవత్సరాలు నిండిన కార్మికులకు ఐదు వేల రూపాయలు పెన్షన్ అందించాలి. ప్రమాదంలో మరణించిన వారికి పది లక్షలు సహజ మరణానికి ఐదు లక్షలు పెళ్లి కానుకకు లక్ష రూపాయలు పెంచాలి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 2019, 2020 లో పెండింగ్లో ఉన్న కార్డులు, బెనిఫిట్స్ డబ్బులు వెంటనే ప్రభుత్వం ఇవ్వాలి అని కార్మికులు కోరుతున్నారు .



# ట్రంప్‌నకు పుతిన్ ఫోన్‌కాల్

- ఇరాన్ విషయంలో స్ట్రాంగ్ వార్నింగ్
- ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధంపై కీలక సంభాషణ

**టి మీడియా, ఏప్రిల్ 30,ఢిల్లీ బ్యూరో :** పశ్చిమాసియా పరిస్థితులపై అనిశ్చితి నెలకొన్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్? మధ్య కీలక టెలిఫోన్ సంభాషణ జరిగింది. దాదాపు 90 నిమిషాలు పాటు జరిగిన ఈ ట్రంప్?నకు పుతిన్? కీలక హెచ్చరిక చేశారు. ఇరాన్?పై ఇరాన్‌పై ఒకవేళ అమెరికా లేదా ఇజ్రాయెల్ మళ్లీ సైనిక చర్యకు దిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని చెప్పారు. క్రెమ్లిన్ ప్రతినిధి యూరి ఉషాకోవ్ ఈ వివరాలను వెల్లడించారు. మరోవైపు ఇరాన్ అణు నిల్వల విషయంలో రష్యా సహాయం చేస్తామని పుతిన్ తెలిపినట్లు ట్రంప్ పేర్కొన్నారు.ట్రంప్-పుతిన్ ఫోన్ సంభాషణలో ప్రధానంగా పశ్చిమాసియా యుద్ధం, ఉక్రెయిన్ అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు యూరి ఉషాకోవ్ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లోని ప్రస్తుత పరిస్థితులను, రష్యా సైన్యం సాధిస్తున్న పురోగతిని పుతిన్ వివరించారని చెప్పారు. ఐరోపా దేశాల మద్దతుతో జెలెన్స్కీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే యుద్ధాన్ని పొడిగిస్తోందని ఇద్దరు నేతలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసినట్లు ఉషాకోవ్ తెలిపారు. ఇరాన్ యుద్ధ పరిస్థితులు, అణు కార్యక్రమంపై ఇద్దరు నేతలు విస్తృతంగా చర్చించారు. ట్రంప్ తీసుకున్న కాల్పుల విరమణ పొడిగింపు నిర్ణయానికి పుతిన్ మద్దతు తెలిపారు. ఇరాన్ అంశంపై కొన్ని ప్రత్యేక ప్రతిపాదనలు కూడా పుతిన్? సూచించినట్లు క్రెమ్లిన్ తెలిపింది. ఈ ఫోన్ కాల్ రష్యా చొరవతోనే జరగ్గా, సంభాషణ ఫలప్రదంగా సాగిందని క్రెమ్లిన్ వర్గాలు పేర్కొన్నాయి.

**ఆర్థిక, ఇంధన సహకారంపై చర్చ**

అమెరికా- రష్యా మధ్య భవిష్యత్తులో ఆర్థిక, ఇంధన రంగాల్లో సహకారం పెంపుపై కూడా చర్చ జరిగింది. ఉద్రిక్తతల మధ్య వ్యూహాత్మక సంబంధాలను కొనసాగించే ప్రయత్నంగా ఇది భావిస్తున్నారు. ఇటీవల వైట్ హౌస్ పత్రికా వార్షిక సమావేశంలో జరిగిన కాల్పుల ఘటనపై పుతిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్‌పై జరిగిన దాడి ప్రయత్నాన్ని ఖండిస్తూ ఆయనకు మద్దతు తెలిపారు.


**ఇరాన్ యురేనియం అంశంలో పుతిన్ మద్దతు : ట్రంప్**

ఈ టెలిఫోన్? సంభాషణలో ఇరాన్? వద్ద ఉన్న సుసంపన్న యురేనియం నిల్వల గురించి మాట్లాడినట్లు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇరాన్ అణు పదార్థాల నిర్వహణలో రష్యా మూడో దేశంగా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ తెలిపారని ట్రంప్ పేర్కొన్నారు. అయితే తనకు సహాయం చేసే ముందు ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడం అవసరమని పుతిన్?కు తెలిపినట్లు వెల్లడించారు. ఉక్రెయిన్ యుద్ధంపై త్వరలో ఒప్పందం కుదిరే అవకాశాలపై ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. మే నెలలో జరిగే విజయ దినోత్సవాల సందర్భంగా కాల్పుల విరమణకు పుతిన్ ప్రతిపాదించగా, ట్రంప్ దానికి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

ఫిబ్రవరి 28న అమెరికా- ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో ప్రారంభమైన యుద్ధంలో, ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సహా పలువురు ఉన్నతాధికారులు మృతి చెందారు. ఇరాన్ కూడా ప్రతిదాడులతో గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగాయి. ఐదు వారాలకు పైగా సాగిన దాడుల్లో ఇరాన్ పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒండో విడత చర్చలకు అమెరికా సిద్ధం కాగా, ఇరాన్ తిరస్కరించింది. తమ షరతులకు అంగీకరిస్తేనే చర్చలకు వస్తామంటూ ఇరాన్ స్పష్టం చేసింది. ఇప్పుడు రష్యా మధ్యవర్తిత్వం లేదా సహకారం ద్వారా ఇరాన్ అణు సమస్యకు పరిష్కారం కనుగొనే అవకాశాలపై చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఈ ప్రతిపాదన అమలు ఎలా జరుగుతుందన్నది ఇంకా స్పష్టంగా లేదు.

# విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో దారుణం

- వివాహితపై అత్యాచారం
- నిందితుడు అరెస్టు



**టీ మీడియా, ఏప్రిల్ 30, విశాఖ :** విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో ఏసీ బోగీలో పని చేసే వ్యక్తి వివాహితపై అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. దీనికి సంబంధించి విజయవాడ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పల్నాడు జిల్లా రెంటచింతలకు చెందిన భార్యాభర్తలు విశాఖ నుంచి రైలులో నడికుడికి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.

**అసలేం జరిగిందంటే?**

పల్నాడు జిల్లా రెంటచింతలకు చెందిన భార్యాభర్తలు గత ఆదివారం రాత్రి విశాఖ నుంచి విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో నడికుడికి బయలుదేరారు. సీటు దొరకక పోవడంతో బాత్‌రూం వద్ద కూర్చున్నారు. ఆ తర్వాత రైలు విజయవాడ సమీపానికి చేరుకోగానే ఏసీ బోగీలో బాయ్‌గా పని చేస్తున్న ఒడిశాకు చెందిన శౌరవ్ బగ్ది దంపతులిద్దరినీ ఏసీ బోగీలో కూర్చోవచ్చని పిలిచాడు. అనంతరం ఇద్దరూ ఏసీ బోగీలోకి వెళ్లిన తర్వాత భర్త ఫోన్ చూసుకుంటూ బాత్‌రూం వద్దే నిల్చోగా భార్య లోపలకు వెళ్లింది.దాంతో ఇదే అనువుగా భావించిన ఏసీ బోగీలో బాయ్‌గా పని చేసే శౌరవ్ బగ్ది వివాహిత నోరు మూసేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆపై ఇంటికి వచ్చిన బాధితురాలి ముఖం ముభావంగా ఉండటాన్ని చూసి భర్త అనుమానంతో గట్టిగా ఏమైందని నిలదీశాడు. దాంతో అసలు విషయం బయటపడింది. ఆ తర్వాత మంగళవారం రెంటచింతల పోలీసు స్టేషన్?లో ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసులు ఈ కేసును జీరో ఎఫ్?ఐఆర్?గా నమోదు చేసి విజయవాడ రైల్వే పోలీసులకు బదిలీ చేశారు. ఈ క్రమంలో బుధవారం రైల్వే పోలీసులు గుర్తించి, నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

**ఘటనపై ఆరా తీసిన మహిళా కమిషన్**

విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో చోటు చేసుకున్న అత్యాచార ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఆరా తీశారు. బాధిత మహిళకు బుధవారం వీడియో కాల్ చేసి వివరాలు తెలుసుకున్నారు. నిందితుడికి శిక్షపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. బాధిత మహిళకు అన్ని విధాలా అండగా నిలుస్తామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

# ద్రోణి, ఉపరితల ఆవర్తన ప్రభావం

- పలు జిల్లాల్లో 3 రోజుల పాటు
- ఈదురుగాలులతో కూడిన వర్షాలు



**టీ మీడియా, ఏప్రిల్ 30, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్ర వ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉందని ఐఎండీ అధికారి ధర్మరాజు తెలిపారు. ద్రోణి, ఉపరితల, చక్రవాక ఆవర్తనం, క్యూములోనింబస్ మేఘాల వల్ల రాగల నాలుగైదు రోజులు ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు. ఇవాళ దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయంటున్న వాతావరణ శాఖ అధికారి ధర్మరాజుతో మా ప్రతినిధి జ్యోతికిరణ్ ముఖాముఖి.

రాష్ట్ర సరిహద్దుల్లో ద్రోణితో పాటు గాలుల్లో ఉన్నటువంటి అనిశ్చితి ప్రస్తుతం కొనసాగుతోంది. ఇది దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు కొనసాగుతూ గల్ఫ్ ఆఫ్ మన్నార్, తమిళనాడు వరకు సముద్ర మట్టానికి 900 మీటర్ల ఎత్తులో వెళ్తోంది. అంతేకాకుండా ఉపరితల చక్రవాకం కూడా రాష్ట్ర సరిహద్దుల్లో అంతర్గత మహారాష్ట్ర వరకు కొనసాగుతూ తెలంగాణ రాష్ట్రం మీదుగా సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తున కొనసాగడం వల్ల ఒకవిధంగా పగటి ఉష్ణతీవ్రత అధికంగా ఉన్నప్పటికీ స్థానికంగా ఏర్పడే వాతావరణ పరిస్థితుల కారణంగా మబ్బుల్లో నీటి ఆవిరి ఉండి ఉదయం అధిక ఎండతీవ్రత, సాయంత్రం కొంచెం చల్లని వాతావరణం కనిపిస్తోంది. ఉత్తర తెలంగాణ భాగంలో ఎండ తీవ్రత అధికంగా కొనసాగుతున్నప్పటికీ ఒక విధంగా సాయంత్రం సమయంలో ఏర్పడే క్యుములోనింబస్ మేఘాల వల్ల ఎండ తీవ్రత నుంచి స్వల్ప ఉపశమనం లభిస్తున్నట్లు చెప్పాలి. ఒక విధంగా నిన్న నమోదయిన గణాంకాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 44 డిగ్రీల వరకు ఉష్ణతీవ్రత కొనసాగగా నిజామాబాద్?లో 44 డిగ్రీలు నమోదైంది. హైదరాబాద్?, చుట్టుపక్కల ప్రాంతాల్లో సుమారు 40 డిగ్రీలు ఉంది. హయత్?నగర్ 41 డిగ్రీలు, పటాన్?చెరు 39 డిగ్రీల వరకు ఉష్ణతీవ్రత కొనసాగుతోంది. రాజేంద్ర నగర్?లో 41 డిగ్రీలు వరకు ఎండ తీవ్రత కొనసాగుతోంది. దక్షిణ జిల్లాలైన సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, ఉమ్మడి మహబూబ్?నగర్, నారాయణపేట్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతో పాటు ఈదురుగాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో పయనించే అవకాశం కనిపిస్తోంది. ఏప్రిల్?లో నాలుగైదు రోజులుగా ఆదిలాబాద్?, నిజామాబాద్?లో 45 డిగ్రీల వరకు ఉష్ణ తీవ్రత కొనసాగుతుండగా మే నెలలో సగటు కూడా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏప్రిల్?లో 42 డిగ్రీల వరకు సరాసరి ఉష్ణోగ్రతలు ఉంటే మే నెలలో ఉష్ణతీవ్రత గణాంకాలు మారే అవకాశాలు కనిపిస్తోంది. ఒకటి నుంచి రెండు డిగ్రీలు ప్రస్తుతం ఉన్న దానికంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంటుంది.

**వడగాలులు ఏ జిల్లాలోనైనా వీస్తున్నాయా?**

ప్రస్తుతం ఎండ తీవ్రత స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. సగటుకు 1 డిగ్రీ నుంచి రెండు డిగ్రీల వరకు అధికంగా కొనసాగుతున్నప్పటికీ రానున్న రెండు, మూడు రోజుల్లో గాలుల దిశ, వాతావరణ పరిస్థితుల వల్ల స్వల్పంగా చల్లబడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**ఎల్?నినో వల్ల ఎలాంటి ప్రభావాలు ఉంటాయి**

పసిఫిక్ మహాసముద్రంలోని జలాల ఉష్ణోగ్రతలు 0.5 డిగ్రీలు పెరిగినట్లయితే అది రుతుపవనాలపై ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా భూమధ్య రేఖకు(ఈక్వేటర్) అనుకుని 5 డిగ్రీ ఉత్తర, 5 దక్షిణ మధ్యలో ఉన్న పసిఫిక్ జలాల ఉష్ణోగ్రతల్లో పెరిగుదల కనిపించినట్లయితే దానిని ఎల్?నినో అంటారు. ఎల్?నినో కారణంగా రుతుపవనాలు ఆలస్యం కావడం, వర్షాలు పడక పోవడం లాంటి ప్రతికూల పరిస్థితులు ఉంటాయి.

## పదో తరగతి ఫలితాలు విడుదల

### - బాలికలదే పైచేయి




**టీ మీడియా, ఏప్రిల్ 30, అమరావతి :** ఏపీలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి ఫలితాలు వెలువడ్డాయి. ఫలితాలను విద్యాశాఖ మంత్రి లోకేశ్ విడుదల చేశారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం 85.25గా నమోదైటంది. పదో తరగతి ఫలితాల్లో గతేడాది 81.14 ఉత్తీర్ణత శాతం నమోదు కాగా ఈ ఏడాది ఉత్తీర్ణత మరింత మెరుగైంది.

**ఫలితాల్లో బాలికలదే పైచేయి**

ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. బాలికల ఉత్తీర్ణత శాతం 87.90గా ఉండగా, బాలురు ఉత్తీర్ణత శాతం 82.68గా నమోదైంది. ప్రభుత్వ పాఠశాలల్లో 78.39 ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది ప్రభుత్వ పాఠశాలల్లో 72.8 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం గమనార్హం. అయితే మొత్తంగా బాలురుతో పోలిస్తే 5.22 శాతం అధిక ఉత్తీర్ణత బాలికలు సాధించడం విశేషం. దాదాపు 2161 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదు కాగా 16 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైంది.

**అభినందనలను తెలియజేసిన లోకేశ్**

ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా 96.07 శాతంతో ప్రథమ స్థానంలో నిలిచింది. చివరి స్థానంలో అల్లూరి జిల్లా 57.12 శాతంగా ఉంది. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఈసారి అత్యధికంగా 96.04 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ క్లాస్‌లో 83.69 శాతం విద్యార్థులు పాసయ్యారు. సెకండ్ క్లాస్‌లో 11.87 శాతం విద్యార్థులు, థర్డ్ క్లాస్‌లో పాసైన 4.44 శాతం విద్యార్థులు పాసయ్యారు. మే 25 నుంచి జూన్ 4 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి మే 1 నుంచి 9 వరకు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం ఉంది. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు మే 1 నుంచి దరఖాస్తుకు అవకాశం ఉంది. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలను తెలియజేశారు. ఫెయిల్ అయినవారు నిరాశ చెందకుండా మళ్లీ ప్రయత్నించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.

**విద్యార్థులు తమ ఫలితాలను తెలుసుకోండిలా**

results.bsc.ap.gov.in లో, అదే విధంగా www.eenadu.net, www.eenadupratibha.net లోనూ పదో తరగతి పరీక్ష ఫలితాలను తెలుసుకోవచ్చు. అంతేకాకుండా వాట్సప్ నంబరు 9552300009 ద్వారానూ ఫలితాలు చూసుకునే అవకాశం ఉంది. మన మిత్ర (WhatsApp Governance): 9552300009 నంబర్‌కు హాయ్ అని సందేశం పంపి తెలుసుకోవచ్చు. అంతేకాకుండా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల లాగిన్‌లలో కూడా ఫలితాలు అందుబాటులో ఉన్నాయి.

## కబ్జా కోరల్లో పోతారం వాగు

### -ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులపై ప్రజల ఆగ్రహం..



**టి మీడియా, ఏప్రిల్ 30,శామీర్ పేట్,:** రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. సహజంగా పారే కాలువను కూడా వదలడం లేదు. మూడు చింతలపల్లి మున్సిపాలిటీ లోని చిన్న పర్వతాపూర్ రెవెన్యూ కు ఆనుకుని ఉన్న పోతారం ఇరిగేషన్ కాలువ కనుమరుగైపోతుంది. కొందరు రియాల్టర్లు లేఅవుట్లు, అభివృద్ధిలో భాగంగా రాత్రులు వాగులో టిప్పర్లతో మట్టి, బండరాళ్లు డంపు చేసి కాలువను కనబడకుండా చేస్తున్నారని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్న పర్వతాపూర్ రెవెన్యూ పరిధిలో ఉన్న పోతారం వాగును రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా బండరాళ్లు మట్టి వేసి కాలువను కబ్జా చేసిన ఘటన కలకలం రేపుతుంది. సహజంగా నీటి ప్రవాహానికి మార్గమైన వాగును బండ రాళ్లు, మట్టితో కప్పి రియల్ ఎస్టేట్ అనే పేరుతో భూసేకరణ ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు కేవలం కాలువలతోనే పోతుంది. ఇలాగే వదిలేస్తే చెరువులు కుంటలను కూడా కబ్జా చేస్తారు అని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇలా కాలువలను కబ్జా చేయడం వల్ల భవిష్యత్తులో నీటిపారుదల వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు సంబంధిత ఇరిగేషన్ అధికారులకు తెలియకుండానే రాత్రివేళలో రియాల్టర్ వ్యాపారులు వాగులో టిప్పర్ల సహాయంతో బండరాళ్లు, మట్టి వేసి పూడ్చివేత చేస్తున్నట్లు చెబుతున్నారు. ఎవరైనా చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు ఆక్రమించిన వారిపై సంబంధిత ఇరిగేషన్ అధికారులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. కాగా చిన్న పర్వతాపురం రెవెన్యూ పోతారం వాగును అక్రమించిన వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే...

### ఫిర్యాదులు అందుకోవడంతో సరి..

చిన్న పర్వతారపురం రెవెన్యూ పోతారం వాగును కొంతమంది రియల్ టర్లు అక్రమంగా కబ్జా చేసి బండరాళ్లు,మట్టి వేసి ఆక్రమించిన విషయం పై సంబంధితశాఖల అధికారులు మున్సిపల్, రెవెన్యూ అధికారులకు నోటీసులు పంపించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారితీస్తుంది. ప్రభుత్వ వాగులను చెరువులను, కుంటలను కాపాడా ల్సిన అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వంత పాడటం ఎంతవరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు. సహజ వాగులను కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రించడంపై రైతులు మండిపడుతున్నారు. ఈ అక్రమాలపై తక్షణమే చర్యలు చేపట్టి వాగును పూడ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున దర్నాలు నిరస నలు చేపడుతామని రైతులు హెచ్చరిస్తున్నారు.



## పూజారితో వివాదం

### - సామాజిక బహిష్కరణకు గురైన కుటుంబం

**టీ మీడియా, ఏప్రిల్ 30, ఢిల్లీ బ్యూరో :** ఒక కుటుంబం సామాజిక బహిష్కరణ, బెదిరింపులు, వేధింపులకు గురవుతోందని ఆరోపించింది. అయితే సమాజంలోని పెద్దలు మాత్రం ఆ ఆరోపణలలో నిజం లేదని ఖండించారు. అంతేకాకుండా వారు కూడా తీవ్రమైన ఎదురు ఆరోపణలు చేశారు. దీంతో ఈ ఘటన వివాదంగా మారింది. ఈ మేరకు ఆ కుటుంబం రెండు వారాల క్రితం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఘటన కర్ణాటకలో చోటు చేసుకుంది. బెళగావి జిల్లాలో కొండస్కోప్ప గ్రామంలో నరసోబ విఠల్? సంబరేకర్ కుటుంబం నివసిస్తోంది. అయితే విఠల్ బీరదేవర్?? ఆలయంలోని ఒక పూజారి తమ కుటుంబానికి మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ ఇచ్చారని నరసోబ చెప్పారు. కానీ పుట్టిన నాలుగు రోజులకే వారి నవజాత కుమారుడు మరణించడాని ఆయన తెలిపారు. దాంతో పూజారికి, తమ కుటుంబానికి మధ్య ఘర్షణలు మొదలైయ్యాయని నరసోబ అన్నారు.

### ఎవరైనా చనిపోతే రూ.లక్ష జరిమానా!

ఈ ఘటనతో పూజారికి కోపం రావడంతో, కొందరు గ్రామ పెద్దలు తమ కుటుంబాన్ని ఒక ఆచారంలో పాల్గొనేలా చేశారని నరసోబ విఠల్? ?అన్నారు. దాని ప్రకారం మూడు నెలల్లోగా తమ ఇంట్లో ఎవరైనా చనిపోతే, రూ.లక్ష జరిమానా చెల్లించాల్సి ఉంటుందని వారిని హెచ్చరించారని అతడు ఆరోపించారు. అనంతరం తమ కుటుంబం ఎలాంటి డబ్బు చెల్లించకపోవడంతో, ఏప్రిల్ 6న ఒక సామూహిక సమావేశం నిర్వహించి, తమ కుటుంబాన్ని సామాజికంగా బహిష్కరించాలని ఆ ఊరి వారు నిర్ణయించారని నరసోబ పేర్కొన్నారు.

### ఎటువంటి వేడుకలకు ఆహ్వానం లేదు

"మాతో మాట్లాడవద్దని గ్రామస్థులకు సూచించారు. అలా చేసిన వారికి రూ.5,000 జరిమానా విధించారు. ఆ నిబంధనలను ఉల్లంఘించిన వారి గురించి చెప్పిన వారికి అదనంగా రూ.1,000 బహుమతి కూడా ప్రకటించినట్లు సమాచారం. అప్పటి నుంచి మమ్మల్ని పెళ్లిళ్లు, గృహప్రవేశాలు, ఇతర సామాజిక కార్యక్రమాలకు దూరంగా ఉంచుతున్నారు" అని నరసోబ విఠల్? ఆరోపించారు. ప్రాణహాని భయంతో గ్రామం విడిచి వెళ్లాల్సి రావడంతో పరిస్థితులు మరింత దిగజారాయని అన్నారు.

### నిత్యావసరాలు అమ్మడం లేదు

ఈ కారణంగా అతడు తన భార్యతో కలిసి బెళగావిలోని ఒక అద్దె ఇంటికి మారారని చెప్పారు. అయితే ఇటీవల తన తల్లి, సోదరి ఇంట్లో ఉన్నప్పుడు గుర్తు తెలియని వ్యక్తులు తమ ఇంటిపై రాళ్లు రువ్వడంతో కిటికీ అద్దాలు పగిలిపోయాయని ఆరోపించారు. ఈ ఘటన తమ కుటుంబం మొత్తాన్ని ప్రభావితం చేసిందని ఆయన భార్య రేణుకా సంబరేకర్ అన్నారు. "మా ఐదేళ్ల కుమారుడిని ఇతర పిల్లలు దూరం పెట్టారు. స్థానిక దుకాణదారులు మాకు నిత్యావసరాలు అమ్మడానికి నిరాకరించారు. ఆలయ ఆచారాలలో మా కుటుంబం పాల్గొనడాన్ని నిరాకరించారు" అని ఆమె ఆరోపించారు. తమ కుటుంబం తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉందని ఆమె తెలిపారు.

**పట్టించుకోని పోలీసులు!**

ఈ మేరకు రెండు వారాల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ హిరేబాగేవాడి పోలీసులు చర్యలు తీసుకోకపోవడంపై ఆ కుటుంబం నిరాశ వ్యక్తం చేసింది. అయితే, కురుబ సామాజిక వర్గ నాయకులు సామాజిక బహిష్కరణ ఆరోపణలన్నింటినీ ఖండించారు. బెళగావిలో జరిగిన ఒక పత్రికా సమావేశంలో, సంబరకేర్ కుటుంబంపై అటువంటి నిర్ణయం ఎప్పుడూ తీసుకోలేదని వారు స్పష్టం చేశారు. దానికి బదులుగా, ఆ కుటుంబం స్థానిక సంతతో సహా ఆలయం వద్ద పదేపదే అవాంతరాలు సృష్టిస్తోందని, మతపరమైన మనోభావాలను దెబ్బతీస్తోందని వారు ఆరోపించారు.

### ఆరోపణలను ఖండించిన సామాజిక వర్గం

ఆ కుటుంబం పొరుగువారితో దురుసుగా ప్రవర్తించిందని, బెదిరింపులకు పాల్పడిందని కూడా సామాజిక వర్గ ప్రతినిధులు ఆరోపణలు చేశారు. విఠల్ సంబరకేర్‌కు నేర చరిత్ర ఉందని, గ్రామంలోని ఇతరులను భయపెడుతున్నాడని ఒక సభ్యుడు ఆరోపించారు. తాము "సమస్యాత్మక వ్యక్తుల"కు దూరంగా ఉండమని ప్రజలకు సూచించామని, అంతేగానీ ఎలాంటి అధికారిక బహిష్కరణ విధించలేదని నాయకులు స్పష్టం చేశారు. "సంభాషణల ద్వారా ఈ విషయాన్ని పరిష్కరించడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. కానీ ఆ కుటుంబం రాజీకి నిరాకరించింది" అని వారు ఆరోపించారు. అలాగే చర్చలకు వారంతా సిద్ధంగా ఉన్నారని కూడా తెలిపారు. ప్రస్తుతానికి, ఇరుపక్షాలు తమ పట్టును వదలకపోవడం, పోలీసులు ఇంకా తమ వైఖరిని స్పష్టం చేయకపోవడంతో, కొండస్కోప్పా గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొని వివాదం యథాతథంగా కొనసాగుతోంది.